www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 27 నవంబర్ 2025

5

తూర్పుగోదావరి



ఎపిఐఐసి డైరెక్టర్‌గా మార్గాని బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కడియం

ఎపిఐఐసి డైరెక్టర్‌గా మార్గాని సత్యనారాయణ బుధవారం ప్రమాణం స్వీకారం చేశారు. బుధవారం మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో కడియపులంక గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, నర్సరీ రైతు మార్గాని సత్యనారాయణ ఎపిఐఐసి డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. తనకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన కూటమి పార్టీల నాయకులకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కూటమి పార్టీల నాయకులు, అభిమానులు సత్యనారాయణను ఘనంగా సత్కరించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న మార్గాని

బరకాల పంపిణీ ఎప్పుడో..?

- అద్దెకు తెచ్చుకుంటున్న రైతులు
- ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కరువు
- పట్టించుకోని ప్రభుత్వం
- ఏటా రైతులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆరు గాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులను అరబెట్టుకోవటానికి వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాలు రైతులు వరి సాగు చేశారు. ఇప్పటి వరకూ 50 శాతం కోతలు పూర్తయ్యాయి. తాజాగా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో అకాల వర్షాల నుంచి పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు టార్పిలిన్లు రైతులకు ఇప్పుడు



అత్యవసరం. దీంతో గతంలో ప్రభుత్వం 50 శాతం రాయితీపై టార్పాలిన్లను రైతులకు సరఫరా చేసేది. కానీ ఏడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం టార్పాలిన్ల పంపిణీని నిలిపివేసింది. మార్కెట్‌లో టార్పలిన్ల ధరలు అధికంగా ఉండటంతో టార్పాలిన్లను కొనలేక రైతులు అద్దెకు తెచ్చుకుంటున్నారు. వర్షాలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను రక్షించుకోవటానికి వ్యవసాయ శాఖ గతంలో సబ్సిడీపై రైతులకు టార్పిలిన్లు అందించేది. మార్కెట్‌లో రూ.2,500లకు లభించే టార్పిలిన్లను 50 శాతం సబ్సిడీతో రూ.1,250కే ప్రభుత్వం రైతులకు అందించేది. ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసే టార్పాలిన్లు నాణ్యతతో పాటు ఎక్కువ కాలం మన్నికగా ఉండేవి. 2018 నుంచి టార్పాలిన్ల పంపిణీ చేపట్టకపోవటంతో రైతులు ఏటా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో గ్రామాలు, పట్టణ శివారుల్లో పలువురు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి టార్పాలిన్లు అద్దెకు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఒక్కో టార్పాలిన్‌కు రోజుకు 15 రూపాయల నుంచి రూ.20 వరకు అద్దెకు తెచ్చుకుంటున్నారు. ధాన్యం ఆరబెట్టుకోవటానికి సాధారణంగా ప్రతీ రైతు కనీసం ఆరు నుంచి 10 టార్పాలిన్లు అవసరం ఉంటుంది. వాటిపై ప్రతీ రోజు అద్దెకు తెచ్చుకోవటంతో భారం పడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ప్రయోజనం కోసం ఎంతగానో ఉపయోగపడే టార్పాలిన్లు సబ్సిడీపై పంపిణీ చేయకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను వాకాబు చేస్తే పంపిణీ చేయటం లేదని తెలుపుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోత దశకు రావటంతో రైతులంతా కోత మిషన్లతో వరి పంటను కోయిస్తున్నారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏంటి..? పంటను ఎలా ఆరబెట్టుకోవాలి..? కనీసం టార్పాలిన్లు సరఫరా చేస్తే తాము ముందస్తుగానే కొనుగోలు చేసుకునే వాళ్లమని ప్రస్తుతం దుకాణాల్లో కొనుగోలు చేయాలంటే అదనపు భారం వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ధాన్యం లోడింగ్ చేసిన తర్వాత కూడా పైన కప్పుకునేందుకు సులువుగా ఉండేదని చెబుతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి..

ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే సబ్సిడీపై టార్పాలిన్లు సరఫరా చేయాలి. రైతులు పంటలు పూర్తిగా పండించారు. ఎప్పుడు వర్షాలు కురుస్తాయో తెలియని పరిస్థితి. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీపై టార్పాలిన్లను సరఫరా చేయాలి. రైతులను ఆదుకోవాలి.

-కె. రామరాజు, వరి రైతు,పెరవలి



రాజమహేంద్రవరంలో నిరసన ప్రదర్శన చేస్తున్న కేంద్ర కార్మిక, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు

లేబర్ కోడ్‌ల రద్దు కోసం ప్రదర్శన

కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమంటూ నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి. తక్షణమే 4 లేబర్ కోడ్సును రద్దు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ, కొవ్వూరు, దేవరపల్లి

రాజమహేంద్రవరం శ్యామల సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం శ్యామల సెంటర్‌కు చేరుకుని ధర్నా నిర్వహించారు. నిరసన ధర్నాలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు టి.అరుణ్, టి.మధు, ఎవి.రమణ, సిహెచ్. వెంకటేశ్వరరావు, ఐఎన్‌టియుసి నాయకులు దేవేంద్రగౌడ్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సత్తిబాబు మాట్లాడారు. కార్మిక సంఘాలను సంప్రదించకుండా కార్మిక హక్కులు కాలరాస్తు తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కిం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ 5 ఏళ్ళు గడిచినా అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించేలాగా ప్రత్యేక చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో కూలీలకు 200 రోజులు పని కల్పించాలని అన్నారు. లేబర్ కోడ్లపై దేశ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మోడీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధపడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు, పౌరహక్కుల సంఘం నాయకులు శ్రీమన్నారాయణ, ప్రజాసంఘాల నాయకులు కొండలరావు, కె.రాంబాబు, రామారావు, సప్పా రమణ, నాయకులు ఎస్ఎస్.మూర్తి, రామచంద్ర రావు, రామకృష్ణ, పూర్ణిమరాజు, బేబీరాణి పాల్గొన్నారు. అలాగే లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఎల్‌ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం. కోదండరామ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు మాథ్యూస్, నాయకులు ఈశ్వరరావు, పిఎస్ఎస్. రాజు, జి.శ్రీనివాసరావు, సత్యదేవా, గనేయ్య, డి. శ్రీనివాస్, జిలానీ, బొక్క శ్రీనివాసరావు, భరణి పాల్గొన్నారు. కొవ్వూరులో జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కల్యాణరాజేష్, వడ్డాది శ్యామ్, పూజారి వాసు, కారంకి దుర్గాప్రసాద్, మీసాల శంకరజ్యోతి, మీసాల వరలక్ష్మి, అల్లం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవరపల్లి బస్టాండు వద్ద లేబర్ కోడ్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్.భగత్, ఎపి రైతు సంఘం నాయకులు ఆచంట సుభాష్‌చంద్రబోస్, పిన్నమనేని సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.రత్నాజీ, అడపా సూర్యారావు మాట్లాడారు.

నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ నెల 28వ తేదీ వరకూ నిర్వహించే డైమండ్ జూబ్లీ వేడుకలను మంత్రులు కందుల దుర్గేష్, పి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ వజ్రోత్సవ స్థూపాన్ని ఆవిష్కరించారు. నిడదవోలును గ్రేడ్-1 మున్సిపాలిటీగా గుర్తించాలని మంత్రి దుర్గేష్ చేసిన వినతి మేరకు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. నిడదవోలు నియోజకవర్గానికి గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు, తదితర పనులను రూ.131 కోట్లతో చేపట్టేందుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన నిడదవోలు చరిత్ర పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటన చేశారు. 15 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి రూ.400 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. పట్టణంలో రూ.151 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడ్డనప్పటి నుంచి ఇప్పటి వరకు పనిచేసిన ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అభివృద్ధిలో భాగమైన



సేవా సంస్థలు, పౌరులకు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు టిడ్కో గృహాలను మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎంఎల్‌ఎలు బొలిశెట్టి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ రాణిసుస్మిత, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పరిశోధన కేంద్రాన్ని పరిశీలిస్తున్న పురంధేశ్వరి

పూల పరిశోధనా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపి

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరిలో ఉన్న ఐసిఎఆర్ పూల పరిశోధన కేంద్రాన్ని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి బుధవారం సందర్శించారు. పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ డివిఎస్.రాజు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయిల్ లెస్ మీడియా, ఆర్కిడ్ రకాలు, చీడపీడలు, తెగుళ్ల నియంత్రణ పద్ధతులు, జీవనియంత్రణ పద్ధతులపై శాస్త్రవేత్తలు డాక్టర్ రాంపాల్, డాక్టర్ లక్ష్మీపతి, డాక్టర్ శిరీష, డాక్టర్ మాధవన్ ఆమెకు వివరించారు. పూల పరిశోధన ప్రాంతీయ కేంద్రం యొక్క రీసెర్చ్ ఫార్మ్, లేబరేటరీని ఆమె పరిశీలించారు. పరిశోధన కేంద్రానికి కావలసిన సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. నర్సరీ రైతులకు మరింతగా నర్సరీలను అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. అందుకు తనవంతు సహకారాన్ని అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, కూటమి నాయకులు పిక్కి నాగేంద్ర, ఉన్ని కృష్ణ, పరిమి రాధ, ఆకుల శ్రీధర్, నాగులపల్లి వీరబాబు, గుత్తుల హరిప్రసాద్, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల హక్కులను కాపాడుకోవడం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ కీర్తి చేకూరి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘాస్వరూప్, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, కెఆర్‌సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, డిఇఒ వాసు దేవరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వివిధ ప్రదర్శనలు చేశారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న వారిలో 21 మంది విద్యార్థులకు కలెక్టర్ కీర్తి చేకూరి మెమోంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో 8 మంది, జిల్లా స్థాయిలో 13 మందిని ఎంపికి చేసినట్లు డిఇఒ వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘాస్వరూప్, ఎంఎల్‌ఎలు బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **శ్రీ సత్యసాయి గురుకులం** ఇంగ్లీషు మీడియం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గురయ్య మాట్లాడారు. రాజ్యాంగం విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. **రాజమహేంద్రవరం సిటీ** అంబేద్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక లాలాచెరువు అంబేద్కర్ విగ్రహం నుంచి గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రిటైర్డ్ ఆర్‌డిఒ ఎం.జితేంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, ఖండవల్లి లక్ష్మి పాల్గొన్నారు. గోకవరం బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు సత్తిబాబు, పెదమల్లు రమేష, ఎ.రవికుమార్, జి.సుధాకర్, మెంటే ప్రసాద్, పి. దయామణి, దీపు, లోకేష్ పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజవల్లి, ఎంహెచ్ఒ వినూత్న, ఇన్‌ఛార్జ్ ఎస్ఇ రీటా, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల వైస్-ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామమూర్తి, ఎన్‌సిసి కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ డాక్టర్ బాషా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు. **కొవ్వూరు** స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **దేవరపల్లి** స్థానిక ఆనంద్ విద్యాసంస్థలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలో కళాశాల వ్యవస్థాపకులు డి. సువర్ణరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్ బిడిఎన్.కుమార్, ఎం.విక్రమ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి.ఆనంద్‌ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎంజి.ప్రియాంక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిడదవోలు రూరల్** కెవిపిఎస్ ఆధ్వర్యంలో చర్చిపేటలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి.చిరంజీవి, నారాయణ, శేఖర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు** పట్టణంలో మోడ్రన్ రూఫ్ మహిళా జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ గీతాంజలి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు పాల్గొని మాట్లాడారు. **బిక్కవోలు** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **కడియం** మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాల్లో అధికారులు, వివిధ పార్టీల నాయకలు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకటరత్నరాజు, జెవివి మండల గౌరవ అధ్యక్షులు గండి స్వామిప్రసాద్, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు పెరవలి యేసుబాబు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలంలోని పలు ప్రాంతాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గజ్జరంలోని గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, ఉపసర్పంచ్ డి.శేషు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. పెద్దేవంలో వైసిపి నాయకులు బట్టు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ సిహెచ్.సక్సేనారాజు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. **పెరవలి** మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పలువురు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పద్మజ, సిబ్బంది, ముక్కామల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎం వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **నల్లజర్ల** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ సత్యనారాయణ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం, ఎపిఒ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వైజ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యాక్రమాల్లో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనంద్‌శేఖర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బొగ్గవరపు బాబురావు, మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్.మోహన్‌రావు, గల్లా ఎలీషా, టి.యేసురాజు, రాజపాల్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి



ఎంఎస్‌కె ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తున్న అభ్యుదయవాదులు



కొవ్వూరులో నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు



నిడదవోలులో ప్రతిజ్ఞ చేస్తున్న కెవిపిఎస్ నాయకులు రాంబాబు

కార్టూన్‌'నిజం'



పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - నిడదవోలు

మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులపై పని భారాన్ని తగ్గించేలా కార్మికుల సంఖ్యను పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జువ్వల రాంబాబు మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణకు వినతిపత్రాన్ని అందించారు. 2011లో 30 వేల జనాభా ఉండేవారని, ప్రస్తుతం 55 వేలకు పెరిగిందన్నారు. అయితే నాటి జనాభాకు అనుగుణంగా ఉన్న కార్మికుల సంఖ్యలోనే నేటికీ పని చేస్తున్నారని అన్నారు. డోర్ టు డోర్‌కి 50 మంది కార్మికులను అదనంగా పెట్టాలని కోరారు. వివిధ కారణాలతో డిప్యూటేషన్‌పై కార్యాలయాల్లో పని చేస్తున్న 20 మంది కార్మికులను వెనక్కి పిలవాలని కోరారు.



మంత్రి నారాయణకు సమస్యను వివరిస్తున్న జువ్వల

రైతు సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని వేగేశ్వరపురంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులతోపాటు, కౌలు రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీలావణ్య, వ్యవసాయ శాఖ అధికారి రుచిత, ఎఎంసి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి నాయకులు సూరపనేని చిన్ని, కైగాల శ్రీనివాస్, అంబటి కృష్ణ, గన్నియ్య, కూచిపూడి గణపతి, జవహర్ పాల్గొన్నారు.

నేడు గోపవరంలో రచ్చబండ

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని గోపవరం గ్రామంలో గురువారం సాయంత్రం 5 గంటలకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి బుధ వారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తానేటి వనిత, వైసిపి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, జక్కంపూడి రాజా, గూడూరి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు.



కారాటేలో పోటీ పడుతున్న బాలికలు

ముగిసిన కరాటే పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఎస్‌జిఎఫ్ ఎపి కరాటే అంతర్ జిల్లాల అండర్ 14, 17, 19 బాలురు, బాలికల ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో మెగా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ చుండ్రు గంగాధరచౌదరి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎవిడి.ప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన క్రీడాకారులు అండర్ 17, 19 పూణే, అండర్ 14 ఇండోర్‌లో జరిగే జాతీయ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు తమ సహకారాన్ని అందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎస్.నాగరాజు, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి జయకుమార్, గౌరవ అధ్యక్షులు చిక్కాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోకవరం, పెరవలి

గోకవరం మండలంలోని 11కె.వి మల్లవరం లోకల్ ఫీడర్‌లో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ జెపిబి.నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లి, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూరుపాలెం, జగన్నాధపురం, మల్లవరం, భూపతిపాలెం, శివరామపట్నం, ఉమ్మెత్త గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే పెరవలి మండలంలోని పెరవలి 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిఓని 11 కెవి తీపర్రు ఫీడర్‌పై గురు, శుక్రవారం రెండు రోజులు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్టు ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 4 గంటల నుంచి 9, తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి - దేవరపల్లి

స్థానిక భాష్యం స్కూల్‌కు చెందిన విద్యార్థినులు తానంకి యశశ్రీ, గాదిరాజు తస్యశ్రీ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల స్థానిక జడ్‌పి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి పశ్చిమగోదావరి బాలికల క్రికెట్ పోటీల్లో వీరు విశిష్ట ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ 15వ తేదీన విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాలొంటున్న విద్యార్థునులను భాష్యం స్కూల్స్ జోనల్ ఇన్‌ఛార్జ్ వి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు, ఛాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు అభినందించారు.



జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన విజేతలు

తైక్వాండో పోటీల్లో జిల్లాకు ఐదు పతకాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 23, 24, 25 తేదీల్లో యుపిలోని బరేలీలో జరిగిన 41వ సీనియర్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఐదు పతకాలు సాధించారని టైక్వాండో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బి.అర్జునరావు తెలిపారు. పి.హరికిరణ్ సిల్వర్ మెడల్ సాధించగా, వై.గంగాభవాని, జి.వంశీ, ఎల్.వెంకన్న దొర, ఎం.హర్షవర్ధన్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు పి.భార్గవి కోచ్‌గా, ఆర్.మణికంఠ మేనేజర్‌గా వ్యవహరించారని తెలిపారు. సీనియర్ ఎపి టీము జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం పొందినట్టు తెలిపారు. మెడల్స్ సాధించిన వారిని డిఎస్‌డిఒ సతీష్ కుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వీరభద్రారెడ్డి, టైక్వాండో జిల్లా అధ్యక్షుడు జి.ఎలీషా బాబు, ఎ.మధుసూదన్ రావు, కోచ్‌లు డిఎన్.సత్యనారాయణ, ఎన్.తులసి, కెవి సత్యనారాయణ, ఎంపీ త్రిమూర్తులు, ఎన్.రత్న తదితరులు అభినందించారు.

వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. జె.అన్నవరంలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాలకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ముఖ ద్వారమైన జె.అన్నవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణంతో ప్రజలకు సత్వర ప్రాథమిక వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, సర్పంచ్ బాజింకల కల్యాణి, కూటమి నాయకులు మండపాక అలక్ రాజు, పసల సూరిబాబు అధికారులు ఉన్నారు.



అసైన్డ్ భూమిని పరిశీలిస్తున్న ఈశ్వరరావు

అసైన్డ్ భూముల్లో మట్టిని అమ్మేస్తున్నారు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలం పటవల గ్రామానికి చెందిన ఆలపాటి వెంకన్న, చింతా సముద్రం, దోణం అక్కమ్మ తదితరులకు చెందిన అసైన్డ్ భూముల్లో మట్టిని కొంతమంది అనధికారికంగా అమ్మేస్తున్నారని, ఆ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కమిటీ కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. దీనిపై లబ్ధిదారులు భూమి వద్దకు వెళ్లగా వాళ్లను బెదిరించడమే కాక స్థానిక విఆర్ఒను పంపిన గ్రామ సేవకులను కొంతమంది బ్రోకర్లు బెదిరించి గెంటి వేశారన్నారు. దీనిపై కోరంగి పోలీస్ స్టేషన్‌లో లబ్ధిదారులు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలూ తీసుకోలేదన్నారు. అసైన్డ్ లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్న ఆ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ నూతన కార్యవర్గాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా దున్నా జనార్ధనరావు, అధ్యక్షునిగా వాకపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా కాశి శ్రీనివాస్, కోశాధికారిగా నాగాబత్తుల శ్రీనుబాబు, ఉపాధ్యక్షునిగా ముడుకు గోపి, జాయింట్ సెక్రెటరీగా విఆర్.నిర్మల, కార్యవర్గం సభ్యులుగా బి.రఘునీ, పులపకూర శ్రీనివాస్, సోషల్ మీడియా గిడ్డి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుత్తాల సుబ్రహ్మణ్యం, మరో ఐదు మంది స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, బిక్కవోలు

ఉండ్రాజవరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం ఘనంగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే బిక్కవోలులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్ఠి మహోత్సవంలో ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



కాజేజీ యాజమాన్యంతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నెహ్రూ

డిగ్రీ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో సింగరంపాలెం వెళ్లే రహదారి పక్కన ప్రతిష్ఠ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్మాణానికి బుధవారం కరస్పాండెంట్ వరలక్ష్మి దంపతులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా యాజమాన్యం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, పరిమి బాబు, సుంకవల్లి రమేష్, బి.రామకృష్ణ, ఎలమాటి కాశి, చాగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటేలో వర్షిత ప్రతిభ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విశాలాక్షి నగర్‌కు చెందిన డి.వర్షిత రాజమహేంద్రవరంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఎపి ఆధ్వర్యంలో జరిగిన 69వ అంతర్ జిల్లా కరాటే ఛాంపియన్‌షిప్ 2025-26లో విశేష ప్రతిభ చూపింది. ఈ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 25న నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో వర్షిత విజయం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఉచితంగా పాలు, బిస్కెట్ల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెదబ్రహ్మదేవం శ్రీశారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బిక్కవోలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి సందర్భంగా బుధవారం సమితి సభ్యులు చంటి పిల్లలు, మహిళలు, వృద్ధులకు ఉచితంగా పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా సమితి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలోని ఔత్సాహికులు, ఆదిత్య యూనివర్సిటీ సిబ్బంది, సమితి సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సుమారు 500 లీటర్ల పాలను సేకరించి 3,000 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, డాక్టర్ తోటకూర రాజీవ్, నువ్వుల వెంకటరాజు, ఆచంట సత్యనారాయణ, టివివి.సత్యనారాయణ, నువ్వుల బాబ్జి, సూర్యచంద్రరావు, తోటకూర గంగాభవాని, దుర్గాలక్ష్మి, పి.నాగదేవి, భార్గవి, ఆచంట వెంకటేశ్వరరావు, మాచరరావు, మల్లిపూడి గంగాధర్ పాల్గొన్నారు.

గోవిందపురంలో సచివాలయం ప్రారంభం


ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గోవిందపురంలో రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. సామాన్యులకు రాజ్యాధికారం అందించిన రోజున గ్రామీణ సేవలకు సచివాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం గోవిందపురం అనువంశిక ఆయుర్వేద వైద్యులు రవి వర్మను, ఎంఎల్ఎను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అడపా భరత్, ఎంపిటిసి జానకి వరలక్ష్మి, టిడిపి నాయకులు ఎస్వీఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వెలిశెట్టి శ్రీను, గొట్టుముక్కల నానిరాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, రామిశెట్టి చినబాబు పాల్గొన్నారు.

ఘనంగా షష్ఠి వేడుకలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు బుధవారం కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే యాత్రికులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ సానా సతీష్, పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.



సాయం అందజేస్తున్న మురళీకృష్ణంరాజు

బాధితురాలికి ముదునూరి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరంలో ఒక బాధితురాలికి వైసిపి నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు బుధవారం ఆర్థిక ఆసంయ అందించారు. గ్రామంలోని గంపల లక్ష్మి ఇటీవల పెద్ద ఆపరేషన్ చేయించుకున్నారు. దీంతో ఆయన ఆమె ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఆమెకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కె.అప్పారావు, డి.సతీష్, జి.ఆనంద్, పి.కొండలరావు, జి.దొరబాబు, పి.వెంకటేశ్వరరావు, ఎన్.వెంకన్న పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి

ప్రజాశక్తి - సామర్లకోట

రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని సామర్లకోట మున్సిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. 6 వార్డులో కమ్యూనిటీ హాలు భవనానికి సంబంధించి రూ.6 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి ఛైర్‌పర్సన్ అరుణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇంకా అనేక అభివృద్ధి పనులు రానున్న రోజుల్లో ప్రారంభం కానున్నట్లు చెప్పారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోజెస్, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి, బలుసు వాసు, తాతపూడి కృష్ణబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, గొల్తి సత్యనారాయణ, నిమ్మకాయల కిరణ్ కుమార్, జనసేన నాయకులు సరోజ వాసు, మంచెం సాయిబాబు, పిట్టా జానకి రామారావు, తుమ్మల ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు రుణ సదుపాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడ్కో గృహ సముదాయంలో రుణ ప్రక్రియ పూర్తిగా కాకుండా మిగిలిపోయిన సుమారు 300 మంది టిడ్కో గృహ లబ్ధిదారులకు ఈజీ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాజమండ్రి బ్రాంచ్ ద్వారా రుణ సదుపాయం కల్పించబడుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మెప్మా కార్యాలయంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ అధ్యక్షతన టిడ్కో గృహ లబ్ధిదారులు, మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రుణ సదుపాయం ప్రక్రియ పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తామన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈజీ హోమ్ ఫైనాన్స్ టీమ్ ఆపరేషన్ హెడ్ ఎ.ప్రసాద్ మాట్లాడారు. ఈ సమావేశంలో బ్రాంచ్ డిఆర్ఎం ఎం.దివాకర్, ఎఎస్ఎం పి.శివగోపాలకృష్ణ, ఎఒ ప్రసాద్, సి.ధర్మారావు, మెప్మా సిఒ శ్రీదేవి, నర్గీస్, ఆర్‌పిలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఇంటి పన్నుల వసూళ్లపై మండలంలో అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. బుధవారం మండలంలోని చెందుర్తిలో ఎంపిడిఒ ఎన్.సెలెట్ రాజు ఇంటి పన్నుల స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఇంటింటా పర్యటిస్తూ పన్నులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సెలెట్ రాజు మాట్లాడుతూ గ్రామంలో మెరుగైన సౌకర్యాలు అందించడానికి పంచాయతీకి రావాల్సిన రెవెన్యూ బిల్లులు త్వరితగతిన చెల్లించాలన్నారు. ఇఒపిఆర్‌డి వి.సాగర్ కుమార్, పంచాయతీ సర్పంచ్ అల్లిపాప నూకరాజు, ఉప సర్పంచ్ కోనేటి సుధ, పెదకాపు సెక్రటరీ గంగాధర్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న వి శ్రీనివాసరావు

రోగులకు శ్రీనివాసరావు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కరప

కరప గ్రామానికి చెందిన పలువురు రోగులకు రిటైర్డ్ చీఫ్ లేబర్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు బుధవారం ఆర్థిక సాయం అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు విజ్ఞప్తికి స్పందించిన ఆయన, అకాల మరణం, పాము కాటు, రక్తహీనత, బ్రెయిన్ బ్లడ్ క్లాట్, పెరాలసిస్ వంటి సమస్యలతో బాధపడుతున్న ఆరుగురికి మొత్తం రూ.35 వేల సాయం అందజేశారు. సాయం చేసిన శ్రీనివాసరావుకు గ్రామ ప్రజలు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

30 వరకూ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలోని రేషన్ కార్డుదారులు నవంబరు నెలాఖరులోగా తమ స్మార్ట్ రేషన్ కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు మొత్తం 5,59,348 స్మార్ట్ రైస్ కార్డులు ముద్రించి పంపిణీకి ప్రభుత్వం పంపిందని చెప్పారు. ఇప్పటి వరకు 5,30,241 కార్డుదారులకు కార్డులు అందజేశామన్నారు.

ఎలక్టోరల్ మ్యాపింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బిఎల్‌ఒలకు 2002-2025 ఎలక్టోరల్ మ్యాపింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా విఎల్‌ఒలకు మ్యాపింగ్ విధానంపై శిక్షణ ఇచ్చి నిర్ణీత సమయంలో మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

ప్రజాశక్తి-పెదపూడి

కరకుదురుకు చెందిన సేవాకీయం ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణ, శిరీష దంపతులు బుధవారం అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ ప్రతి ఏడాదీ స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉండ్రు చంద్రకళ, హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ ఉండ్రు సత్యనారాయణ, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ పాటంశెట్టి త్రిమూర్తులు, సింగిడి నాగతిరుపతిరావు, సానా శ్రీను, పాటంశెట్టి కాశిరాణి పాల్గొన్నారు.

యాత్రికులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి

కిర్లంపూడి, జగ్గంపేట మండలాల్లో బుధవారం పలు చోట్ల యాత్రికులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు కుమారుడు సుధీర్ బాబు 36వ జయంతి పురస్కరించుకుని ఆయన మిత్రులు జగ్గంపేటలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద యాత్రికులకు పులిహోర, చక్రపొంగలి, వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కిర్లంపూడి మండలం కృష్ణవరంలో టిడిపి నాయకులు బొదిరెడ్ల సుబ్బారావు సహకారంతో యాత్రికులకు అల్పాహారం, మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ వైబోగుల కొండబాబు, టిడిపి నాయకులు సాంబబత్తుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న మంత్రులు దుర్గేష్, మనోహర్

కళా, సాంస్కృతిక వైభవాన్ని తీసుకొస్తాం -మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు సమగ్ర స్వరూపాన్ని మార్చి కళా, సాంస్కృతిక వైభవాన్ని తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం స్థానిక లయన్స్ క్లబ్‌లో నిడదవోలు మున్సిపాలిటీ వజ్రోత్సవ వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం రూ. 80 లక్షల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 వసంతాలు గడిచిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం ముఖ్యమైన ఘట్టంగా అభివర్ణించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల గురించి, నిడదవోలు పట్టణాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల గురించి కౌన్సిల్ సమావేశాల్లో చర్చించుకోవాలని పురపాలక సంఘానికి సూచించారు. మంత్రి దుర్గేష్ సహకారంతో నిడదవోలు పట్టణం పురోభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



సభలో మాట్లాడుతున్న పొనుగుమట్ల విష్ణుమూర్తి

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

భారత రాజ్యాంగ 75వ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. యానాం ఎస్‌సి, ఎస్‌టి ఫోరం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, దాట్ల దేవదానంరాజు, నామాడి అప్పారావు, గిడ్డి బలరామ్, తిరుకోటి నాగేశ్వరరావు, పండు సిద్దార్థ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బుద్ధా పార్కు ఆవరణలో రాజ్యాంగ దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ఫోరం అధ్యక్షుడు, జనమిత్ర సంపాదకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి మాట్లాడుతూ భిన్న మతాలు, సంస్కృతులు గల దేశానికి అంబేద్కర్ సమున్నతమైన రాజ్యాంగంను అందించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తోందన్నారు. ప్రజలకు అనేక హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు, విశ్రాంత పరిపాలనాధికారి గిడ్డి బలరామ్ మాట్లాడారు. పొలమూరి సత్యనారాయణ, గుర్రపు ప్రహ్లాదుడు, ఇసుకపట్ల పాపారావు, కోరుకొండ రాజేంద్రప్రసాద్, పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయం సిబ్బంది, పలువురు అధికారులతో పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఈ ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు, విద్యుత్ శాఖ ఎఇ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

లేబర్ కోడ్స్ అమలుపై కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - యానాం

కేంద్రం బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తీసుకురావడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం యానాం పాత బస్టాండ్ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్స్ జిఒ కాపీను దహనం చేశారు. తొలుత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుంచే సత్యనారాయణ, టి.శ్రీనివాసరావు, తిరుకోటి శ్రీనివాసరావు, సబ్బతి రాంబాబు, కె.మధుబాబు, బి.సత్యనారాయణ, గిడ్ల ఏసుబాబు, శ్రీనివాసరావు, ధర్మారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు బందం సంఘీభావం తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన బిక్కవోలు మండలం బలభద్రపురం డోరు నెం.1-105రు కాపురస్తులు కొవ్వూరి అప్పారెడ్డి గారి కుమారుడు కొవ్వూరి సంతోష్ మురళీ కుమార్ రెడ్డి నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియచేయునది ఏమనగా

నా క్లయింటు తాలూకు స్థిరాస్తి తాలూకు లింకు డాక్యుమెంటులు నెం.1867/2020, 1013/2016, 1138/2011 (A1) మరియు 1729/2011ర్లు అనపర్తి సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టర్ అయినవి. సదరు డాక్యుమెంట్స్ ది.14-11-2025 తేదీన [illegible]

[illegible]

ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సబ్‌రిజిస్ట్రారులో చేరిన అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామం తాలూకు స.నెం.222/6రులో గల 10వ బ్లాకులో నివేశన స్థలం అందుల డోరునెం. 10-70రు రివిజను డోంనెం.10-71, అ.నెం. 1-302రుగల ఆంఎ.సి.సిడాబా యింటికి హదుఎలు **తూర్పు :** అ.20లు రాజమార్గం, **పడమర:** అ.21లు తేతలి రామాఎండ్డివఎగ్గిరాళ్లస్థలం, **ఉత్తరం :** అ.71లు తేతలి వెంకటఎండ్డిగారిగోడ, **దక్షిణం :** అ.70లు కొవ్వూరి ఎ నివాసఎండ్డివఎగ్గిరాళ్లస్థలం.

సదరు హదుఎలుమధ్యస్తమయిన చ.గ.162లు స్థలం అందుల డాబా యిల్లు అందుల సర్వం సహా

S.THIRUMALARAO, B.A,B.L
VALLURU / VUNDURU
Samalkot Mandal. Cell: 8397431131



వ్యవసాయ శాఖ యాప్ డౌన్‌లోడ్ చేస్తున్న విజయ్ కుమార్

రైతన్న అభివృద్ధి కోసం పంచ సూత్రాలు

ప్రజాశక్తి -సామర్లకోట

పంచ సూత్రాలు కార్యక్రమాన్ని రైతన్న మీకోసం నిర్వహిస్తున్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. అచ్చంపేటలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుండి మద్దతు ధర అనే పంచ సూత్రాల ప్రాతిపదికన ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పంచ సూత్రాలపై కరపత్రాలను అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందిన రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ కె.దుర్గాలక్ష్మి, ఎఒ వంగపండు మురళీధర్, సొసైటీ అధ్యక్షుడు అడ్డాల వెంకన్నబాబు, పబ్బినీడి ఈశ్వరరావు, బండి వీరభద్రరావు పాల్గొన్నారు.



నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి. నెం.17867/1997-జి1 — తేది.22-11-2025

ప్రకటన

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల దానవాయిపేట లే-అవుటు నందలి స్థలములకు చేర్చి ఉన్న కన్సర్వేన్సీ లేన్ స్థలములను సదరు స్థల యజమానులు ఆక్రమించుకొని నిర్మాణములు చేసుకొనియున్నారు. సదరు కన్సర్వేన్సీ లేన్ స్థలముల యొక్క ఆవశ్యకత ప్రస్తుతము లేనందున సదరు మున్సిపల్ కన్సర్వేన్సీ లేన్ స్థలములను దానికి చేర్చి యున్న స్థల యజమానులకు అనగా కన్సర్వేన్సీ లేన్ స్థలముల ఆక్రమణదారులకు విక్రయించుటకు తీర్మానము నెం. 03/471/2011, తేది.30-04-2011 నందు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వారు నిర్ణయించినారు. సదరు విషయమై ప్రభుత్వము వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 488, తేది.11-12-2013 నందు దానవాయిపేట నందలి కన్సర్వేన్సీ లేన్ స్థలములను ఆక్రమణదారులకు విక్రయించుటకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వారిని అనుమతించియున్నారు. శ్రీయుత జిల్లా కలెక్టరు, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారు చదరపు గజము ఒక్కింటికీ నిర్ణయించు ధరకు లోబడి దానవాయిపేట కన్సర్వేన్సీ లేన్ స్థలములను ఆక్రమణదారులకు విక్రయించుటకు గాను రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వారు నిర్ణయించియున్నారు.

ఇందుపై సదరు కన్సర్వేన్సీ లేన్ స్థలములను గుర్తించి సదరు మున్సిపల్ కన్సర్వేన్సీ లేన్ స్థలములను దానికి చేర్చి యున్న స్థల యజమానులకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొనవలసినదిగా ఈ కార్యాలయము వారిచే నోటీసులు జారీ చేయడమైనది.

ఇందుపై ఈ క్రింది తెలిపిన మున్సిపల్ కన్సర్వేన్సీ లేన్ స్థలములకు చేర్చి యున్న స్థల యజమానులు కొనుగోలు చేయుటకు ఆసక్తి వ్యక్తపరచి దరఖాస్తులు దాఖలు చేసియున్నారు.

క్రమ సంఖ్య	సర్వే నెంబర్ మరియు డోర్ నెంబర్	దరఖాస్తుదారు పేరు (కన్సర్వేన్సీ లేన్ స్థలములకు చేర్చియున్న స్థల యజమాని)	కన్సర్వేన్సీ లేన్ స్థల విస్తీర్ణము	కన్సర్వేన్సీ లేన్ స్థలమునకు సరిహద్దులు
1	తలుపు నెంబరు 46-01-14, వార్డు నెంబరు 5, బ్లాకు నెంబరు 6, టి.ఎస్. నెం. 370/P, 377/P, & 378/P, దానవాయిపేట, రాజమహేంద్రవరం	శ్రీమతి నజ్మా షరీఫ్, భర్త: ఎమ్.డి.హుస్సైన్ షరీఫ్	91.46 చ॥గ॥లు (13'-0" X (62'-11" + 63'-10")/2) 76.47 చ॥మీ॥	తూర్పు: టి.ఎస్.నెం.378/పి - 63'-10" పడమర: దరఖాస్తుదారుని స్థలము, టి.ఎస్.నెం. 370/పి - 62'-11" ఉత్తరము: రోడ్డు - 13'-0" దక్షిణము: కన్సర్వేన్సీ లేన్ స్థలము టి.ఎస్.నెం. 377/పి - 13'-0"
2	తలుపు నెంబరు 46-04-5B/1, వార్డు నెంబరు 5, బ్లాకు నెంబరు 1, టి.ఎస్. నెం. 251/P, దానవాయిపేట, రాజమహేంద్రవరం	శ్రీమతి పి.నాగమణి, భర్త: పి.కోటేశ్వరరావు	10.32 చ॥గ॥లు 7'-7" X 12'-3" 8.62 చ॥మీ॥	తూర్పు: దరఖాస్తుదారుని స్థలము టి.ఎస్.నెం.251/పి - 12'-3" పడమర: కన్సర్వేన్సీ లేన్ స్థలము టి.ఎస్.నెం. 250/పి - 12'-3" ఉత్తరము: కన్సర్వేన్సీ లేన్ స్థలము టి.ఎస్.నెం. 250/పి - 7'-7" దక్షిణము: కన్సర్వేన్సీ లేన్ స్థలము టి.ఎస్.నెం. 250/పి - 7'-7"

కావున పైన పొందుపరచిన కన్సర్వేన్సీ లేన్ స్థలములను సదరు మున్సిపల్ కన్సర్వేన్సీ లేన్ స్థలములకు చేర్చి యున్న స్థల యజమానులకు విక్రయించుటకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు (7) రోజుల్లోపు లిఖితపూర్వకంగా నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా కోరడమైనది.

సం/- **కమిషనరు**
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం